విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, నవంబర్ 2022

కామ్రేడ్ చెట్ల రుద్రప్ప జీవితం నేటి తరానికి ఆదర్శం

ఆయన ఆశయ సాధనకై పోరాడుదాం
రుద్రప్ప విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి
సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-శెట్టూరు: కామ్రేడ్ చెట్ల రుద్రప్ప జీవితం నేటి తరానికి ఆదర్శం అని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్,పేర్కొన్నారు. శెట్టూరు మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు శెట్టూరు గ్రామ మాజీ సర్పంచ్ చెట్ల రుద్రప్ప సంస్మరణ సభ కుటుంబ సభ్యులు, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా రుద్రప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సీపీఐ తొలితరం నాయకులు గా సుమారు ఐదు దశాబ్దాలపాటు సుదీర్ఘ కాలం ప్రజాజీవితంలో పనిచేశారు. 1952వ సంవత్సరంలో అనంతపురం జిల్లా కమ్యూనిస్ట్ యోధుడైన కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ నాయకత్వంలో కళ్యాణదుర్గం తాలూకా నాయకులైన బంగి ఎర్రిస్వామి, పియస్ శర్మ నేతృత్వంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. యువకుడిగా ఉన్నప్పటి నుండి పార్టీ ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో జరిగిన అనేకమైన ప్రజా ఉద్యమాల్లో ప్రత్యక్షంగా, చురుగ్గా పాల్గొనడమే కాకుండా గ్రామాభివృద్ధి కోసం బాటలు వేసిన నిరాడంబర వ్యక్తి రుద్రప్ప. ఈ మండలంలోని పేద ప్రజల కోసం, సాగుభూమి కోసం కమతానహళ్లి, కైరేవు, అయ్యగార్లపల్లి, మాకొడికి తదితర గ్రామాల్లో దాదాపుగా మూడువేల ఎకరాల శ్రోత్రియం భూములు, శివాయిజమా భూములు, బంజరు భూములను బడుగు బలహీన వర్గాలకు పంచే

పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్ర కమ్యూనిస్ట్ పార్టీ పిలుపు మేరకు ఆనాడు కృష్ణా జలాలను రాయలసీమకు మళ్లించాలి అనే నినాదంతో సత్యాగ్రహం చేసినందుకు కళ్యాణదుర్గం బంగి ఎర్రిస్వామి నేతృత్వంలో ఒక నెల రోజులు పాటు సబ్ జైల్ జీవితం అనుభవించారు. 1981వ శెట్టూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తరువాత పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని గ్రామ అభివృద్ధి కోసం హాస్పిటల్, హైస్కూలు, సబ్ స్టేషన్, గ్రంథాలయం ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవరించారు. కంబదూరు సమితి పరిధిలో నీతి నిజాయితీ, నిబద్ధత గల విలక్షణ నాయకుడిగా గుర్తింపు పొందారు. గ్రామంలో కరువు కాటకాలు సంభవించినప్పుడు గ్రామస్తులతో కలసి దొంగ రవాణాను అరికట్టి వారి నుండి ధాన్యం సేకరించి ప్రజలకు పంచిపెట్టడం జరిగింది. వెనకబడిన వర్గాలను చైతన్యపరిచి ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధులుగా ఎంపిక చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఆయన ఆశయాలు కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, తాలూకా కార్యదర్శి గోపాల్ ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి, సిపిఎం జిల్లా నాయకులు ఓబులు, విశాలాంధ్ర రిటైర్డ్ మేనేజర్ ఈశ్వర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, డియస్ మూర్తి, మారుతీ చౌదరి, గ్రామ సర్పంచ్ కుమార్, జెడ్పిటిసి మంజునాథ్, నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి నరసింహులు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహాదేవ,గిరిజమ్మ, వై. గోపాల్, హరిదాసు, జయరాములు, అంజి, శివలింగప్ప, తిరుపాల్, నాగరాజు నాయక్, అబ్దుల్ వహాబ్, ఆర్జీ శివశంకర్, వైస్ ఎంపీపీ కిష్టప్ప, యంయస్ హనుమంత రాయుడు, దొడ్లో తిప్పేస్వామి,మాజీ సర్పంచ్ రమేష్ గురు ప్రసాద్, నగేష్, ఉప్పర శీనప్ప, తిమ్మరాయుడు, చనమల్లప్ప, వీరన్న, రామంజి, ప్రవీణ్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని గుంతకల్లు డి.ఎస్.పి నర్సింగప్ప అన్నారు. శనివారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో గుంతకల్లు డిఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో సబ్ డివిజన్ క్రైమ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి నర్సింగప్ప మాట్లాడుతూ స్టేషనులలో ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, కోర్టులో నడుస్తున్న ముఖ్యమైన కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా శ్రద్ధ వహించాలన్నారు.నమోదైన కేసులను విచారణ త్వరతగతిన పూర్తి చేసి ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని కోరారు.అలాగే దొంగతనం, సైబర్ నేరాలు, మహిళలు/మైనర్ బాలికలపై జరిగే నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.అసాంఘిక కార్యకలాపాలు అయిన కర్ణాటక మద్యం, గుట్కా, మట్కా, పేకాట, బెట్టింగ్ మరియు అక్రమ ఇసుక రవాణా లను ఎప్పటికప్పుడు అణచి వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐలు హరినాథ్, వెంకట్రామిరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రామసుబ్బయ్య, గణేష్, ఎస్సైలు, పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రతి ఒక్కరూ కూడా ధ్యానం చేసి మానసిక ప్రశాంతతను పొందాలని కోరుతూ శనివారం ఉరవకొండ పట్టణంలో పిరమిడ్ ధ్యాన కేంద్రాల సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఉరవకొండ పట్టణంలో లోబ్ సాంగ్ రాంపా పిరమిడ్ ధ్యాన కేంద్రం 29వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు శాఖాహారమే ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అనంతపురం, బళ్లారి తదితర ప్రాంతాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడిని కలిసిన సర్పంచులు

విశాలాంధ్ర-విడపనకల్లు: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సమావేశాలు. విజయవాడలోని "బాలోత్సవ్ భవన్లో" రాష్ట్ర అధ్యక్షుడు వై.వీ.బీ. రాజేంద్రప్రసాద్‌ను భాగంగా శనివారం విడపనకల్లు మండల తెదేపా సర్పంచులు బోయ చంద్రశేఖర్. జనార్దన్ నాయుడు తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఉండబండ వన్నూరు స్వామి. తదితరులు కలిశారు.

నాణ్యమైన పోషకాహారం పంపిణీ చేయండి

విశాలాంధ్ర-రాప్తాడు: పిల్లలకు నాణ్యమైన పోషకాహారం పంపిణీ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి సూచించారు. మండలంలోని బొమ్మేపర్తి హెల్త్ సబ్ సెంటర్, ప్రభుత్వ పాఠశాల, లింగనపల్లిలోని ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సబ్ సెంటర్ లో మన రికార్డులను పరిశీలించి పలు రకాలుగా అందించే వైద్య సేవలపై ఎంఎల్హెచ్పీ మీనా ను అడిగి తెలుసుకున్నారు. తర్వాత రెండు పాఠశాలలను పరిశీలించి పిల్లలకు సరఫరా చేసే భోజనం, మెనూ అమలు తీరు తెన్నులపై ఆరా తీశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కంబగిరి, ఆశా వర్కర్ అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల పై అధికారుల పరిశీలన

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని కరక్కముకల గ్రామంలో ని జగనన్న కాలనీ లేఅవుట్‌ను సందర్శించి అక్కడ ఇప్పటికే వున్న లబ్ధిదారులతో మాట్లాడారు.వారు కాలనీలో రోడ్లు, కాలువలు లేవని తాగునీటి విద్యుత్ సరఫరా చేయాలని లబ్ధిదారులు అధికారులు దృష్టికి తీసుకురాగా, విడతల వారీగా మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి ఆర్ డబ్ల్యు ఎస్ డిఈఈ అంజుమాన్ సుప్రీమ్ ఎంపిడిఓ శ్రీనివాసులు హౌసింగ్ ఏఈఈ అనిల్ కుమార్ తెలిపారు. ఇంకా నిర్మాణాలు పూర్తి చేసుకోని లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యుఎస్ ఏఈఈ ధనుంజయ, పంచాయతీ కార్యదర్శి రమ్య, వీఆర్వో నరసరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, సర్పంచ్ రామాంజనేయుల రెడ్డి, వాలెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టోర్నీలో తాడిపత్రి జట్టు విజయం

విశాలాంధ్ర- తాడిపత్రి: గుత్తి ఆర్ఎస్‌లో ఆర్డిటి ఆధ్వర్యంలో శనివారము నిర్వహించిన అండర్-12 మిక్స్ జెండర్ జిల్లా స్థాయి టోర్నమెంట్ క్రికెట్ క్రీడా పోటీలలో తాడిపత్రి జట్టు విజయం సాధించినట్లు ఆర్డిటి ఏటీఎల్ రామాంజనేయులు, సీనియర్ కోచ్ సాదిక్ వలి కోచ్ భార్గవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల బాలికలను క్రీడా రంగంలో విశేషంగా రాణించాలని ఉద్దేశంతో ఆర్డిటి సంస్థ అండర్-12 జండర్ క్రికెట్ పోటీలు రెండు రోజులపాటు జరుగుతాయి. ఈ క్రీడా సమరంలో తాడిపత్రి చెట్టు ఎస్ఎస్బిఎన్ , కళ్యాణదుర్గం జట్లను వరుస మ్యాచ్లలో ఓడించి విజయం సాధించింది. తాడిపత్రి క్రీడాకార్డు పునిత్ సాయి బ్యాటింగ్ తోను బౌలింగ్ తోను రానించి తాడిపత్రి చెట్టును విజయతీరాలకు చేర్చాడు. పునీత్ సాయి మొదటి మ్యాచ్లో 30 పరుగులు రెండో మ్యాచ్ లో 53 పరుగులు సాధించి నాట్ అవుట్ గా నిలిచాడు. అభిరామ్ 2 వికెట్లు, అఫ్రీన్ 2, రామ జ్యోతి 1 వికెట్ సాధించారని అన్నారు. విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా ఖోఖో జట్లు ఎంపిక

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 21వ తేదీన స్కూల్ గేమ్స్ ఖోఖో జిల్లా జట్లను ఉరవకొండ మండలం ఆమిద్యాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిక చేస్తున్నట్లు హైస్కూల్ హెచ్ఎం నాగ మంజుల, ఫిజికల్ డైరెక్టర్ మారుతి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి ఆదేశాలు మేరకు అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు సంబంధించిన జట్లను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతపురం మరియు సత్యసాయి జిల్లాలనుంచి 750 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, వారికోసం అదనపు ఆట స్థలాలు,భోజనం వసతి కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం స్కూల్ గేమ్స్ కార్యదర్శి రవికుమార్, సత్య సాయి జిల్లా కార్యదర్శి అంజన్న పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎరువుల డీలర్లు రైతులకు అందించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు సరఫరా చేయాలని మండల వ్యవసాయ అధికారి సునీత, ఏఈఓ రాఘవేంద్ర అన్నారు. మండల కేంద్రంలో రైతు భరోసా కేంద్రంలో ఎరువులు, విత్తనములు, పురుగు మందుల డీలర్లు, ప్రాథమిక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎవరైనా ఇష్టాను సారంగా వ్యవహరిస్తే అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని, ఎమ్మార్పీ ధరల కే విక్రయించాలని, ఈ పాస్‌లో నమోదు చేయాలయని హెచ్చరించారు.

చంద్రబాబుకు రాజకీయ భవిష్యత్తు లేదు

విశాలాంధ్ర-గుంతకల్లు: పామడిలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదానికి వైసీపీ నేతలు బాధ్యులని చంద్రబాబు ట్విట్ చేయడం,పిచ్చి ప్రసంగాలు చేయడాన్ని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సమావేశంలో చంద్రబాబు నాయుడు ప్రసంగం పిచ్చి ప్రసంగం అన్నారు.చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటనలో చిక్కెదరందని తెలిపారు.ఆయన రాయలసీమ ప్రాంత వాసిగా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండి ఆయన రాయలసీమకు అన్యాయం చేసే విధంగా వికేంద్రీకరణలో మూడు రాజధానులకు, కర్నూలు న్యాయస్థానాన్ని అడ్డగించే విధంగా ఆయన ఘనకార్యం చేశారని అందుకనే ఈ ప్రాంత ప్రజలు గో బ్యాక్ అంటూ నినాదంతో ఘన స్వాగతం పలికారని అన్నారు మాజీ మున్సిపల్ చైర్మన్ రామలింగప్ప, జింకల రామాంజి,వైసిపి మాజి పట్టణ అధ్యక్షులు ఎద్దుల శంకర్ ,కో ఆప్షన్ సభ్యులు రాజశేఖర్ ,షయింగ్ బాబు నూర్ నిజం, కౌన్సిలర్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ మరకలలో ఉద్భవించిన శాంతి పుష్పం

విశాలాంధ్ర-తాడిపత్రి: ఫ్యాక్షన్ మరకలలో ఉన్న కావేరి సముద్రం శాంతి పుష్పంగా మారడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఏపీ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ఎం. సీతారామమూర్తి పేర్కొన్నారు. శనివారము మండలంలోని కావేరి సముద్రంలో మిద్దె చిన్న పుల్లారెడ్డి కుమారుడు పారిశ్రామికవేత మిద్దె శ్రీరామ్ రెడ్డి సొంత నిధులతో ఆ గ్రామ పాఠశాలలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేశారు. ఆ పార్కు ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ఎం. సీతారామ మూర్తి, మెంబర్ జి. శ్రీనివాసరావు పాల్గొని చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ మరకలు నుండి విముక్తి కావడానికి పారిశ్రామికవేత శ్రీరామ్ రెడ్డి, ఈ గ్రామ ఫ్రాక్షన్ వర్గాలు, ప్రజలు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇలాంటివి గ్రామాలు దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉండాలని తాను

ఆకాంక్షిస్తున్నానన్నారు. అలాగే మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ఎం. సీతారామమూర్తి తన చేతుల మీదగా చిన్నపిల్లలకు పెన్సిల్ బాక్స్ పంపిణీ చేశారు. పారిశ్రామికవేత మిద్దె శ్రీరామ్ రెడ్డి మానవ హక్కుల కమిషన్ చైర్మన్, మెంబర్, తనకు విద్యాబుద్ధులు ప్రసాదించిన గురువును, తాసిల్దార్ మునివేలు, సీఐ చిన్న పెద్దయ్య ఎస్సై గౌస్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు పైలా నర్సింహయ్య మానవ హక్కుల చైర్మన్ సీతా రామ్మూర్తి, శ్రీరామ్ రెడ్డిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆదిలోనే తెగులు... మిరప రైతు గుబులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: అధిక వర్షాలు తెగుళ్ల మిరప పంటను దెబ్బతీస్తున్నాయి. తేమ కారణంగా మొక్కలకు తెగుళ్ల బెడద అధికంగా ఉంది. గతంలో కాపు సమయంలో వచ్చే తెగుళ్ల ప్రస్తుతం ముందుగానే వచ్చి కాయకుండానే మొక్కలు దెబ్బతింటున్నాయి. తెగుళ్ల బారి నుంచి పంటను కాపాడుకోవడం కోసం అన్నదాతలు ఖర్చు చేస్తున్నారు. దీంతో ఈ ఏడాది నష్టాలు తప్పవేమోనని రైతుకు ఆందోళన చెందుతున్నారు. తుంగభద్ర ఎగువ కాలువ బోరు బావుల కింద అనంతపురం జిల్లాలోని విడపనకల్లు, ఉరవకొండ, బొమ్మనహాళ్ తదితర మండలాల్లో వేలాది ఎకరాల్లో మిరప సాగు చేస్తున్నారు. బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ, కందేపల్లి, కలవల్లి, కురువల్లి, విడపనకల్ మండలంలోని పాల్తూరు, ఆవలిగి, కనకముక్కల గ్రామాల్లో అత్యధికంగా మిరప ఎక్కువగా సాగు చేస్తుంటారు. ఏటా పంట చేతికి వచ్చే సమయంలో తెగులు సోకి నష్టం వచ్చేది. ఈసారి ఆదిలోనే తెగుళ్ల వచ్చాయి తీవ్ర నష్టం జరిగింది. కొన్ని గ్రామాల్లో రైతులు సాగుచేసిన మిరప పంటను తెగుళ్ల బెడదతో పంటను తొలగించి మరొక పంట వేసుకున్నారు. ఈ

ఏడాది అధిక వర్షాలు కారణంగా ముందుగానే కొమ్ము తెగులుతోపాటు నల్లి అధికంగా కనిపిస్తున్నాయి. మిరప సాగుకు ఎకరాకు కౌలు కాకుండా 60 వేల నుంచి 80,000 వరకు ఖర్చు అవుతుంది. వాటిలో రసాయనాల ఖర్చు 20000 వరకు ఉండేది. ఈ ఏడాది సుమారు 30,000 రసాయనాలకి ఖర్చు అయ్యేలా ఉందని రైతులు చెబుతున్నారు. ఏటా ఎకరానికి ఐదు కింటాలు వరకు దిగుబడి వచ్చేదని, ప్రస్తుత పరిస్థితి బట్టి చూస్తే మూడు క్వింటాలలోపు వచ్చేలా ఉందని రైతులు అంటున్నారు.

21న జిల్లాలో సీపీఐ సమితి సమావేశం

విశాలాంధ్ర-గుంతకల్లు : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు కావస్తున్న విభజన ప్రత్యామ్నాయం నష్టపోయిన రైతులకు పరిహారం వివిధ హామీలు నెరవేర్చలేకపోయారని సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని బిటి పక్కిరప్ప భవనం సిపిఐ కార్యాలయంలో సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు.సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షత వహించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు కావస్తున్న విభజన ప్రత్యామ్నాయ హామీలు, విశాఖ ఉక్కు పరిశ్రమ, అమరావతి ,పోలవరం తదితర అంశాలపై భవిష్యత్తు కార్య చరణకు ఈనెల 21వ తారీఖున అనంతపురం జిల్లాలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు పాల్గొన్నట్లు తెలిపారు. .ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి రాము రాయల్, సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య,మహిళా సమైక్య నియోజకవర్గం కార్యదర్శి రామంజినమ్మ,ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సురేష్,ఏఐఎస్ ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్,శాఖా కార్యదర్శులు,సచివాలయ కార్యదర్శిలు బాబా ఫక్రుద్దీన్, గడ్డం వెంకటేష్, భాష, ఉమ్మర్ భాష, గురుస్వామి, చిదాంబరి, శాంతమ్మ,నందు పాల్గొన్నారు.

బావిభారత ప్రయాణం ప్రమాదం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు బొల్లన గుడ్డం గ్రామం నుండి విద్యార్థులు నిత్యం ఇలా ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తుంది. బొలో రో వాహనంలో కీక్కరిశివేళుతున్నరు. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ విషాదం చెప్పలేము, గతంలో రాయదుర్గం డిపో నుండి బస్సు వచ్చేదని గత మూడు నెలల నుండి బస్సు రాకపోవడంతో పాఠశాలకు వెళ్లేందుకు వచ్చేందుకు తీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమయం అధికారులు వెంటనే స్పం దించి విద్యార్థులకు బస్సు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జిల్లా కోర్టు విభజనకు సహకరించండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జిల్లా కోర్టు విభజనకు సహకరించాలని రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, బసంత్ కుమార్ లను అనంతపురము ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ కోరారు. అనంతపురము, శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రాలలో అన్ని రకాల న్యాయ సేవలు ఒకే చోట పొందేలా జ్యుడీషియల్ కాంప్లెక్సుల నిర్మాణాలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు.శనివారం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని తన ఛాంబర్ లో రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, బసంత్ కుమార్, రెండు జిల్లా ఎస్పీలు కాగినెల్లి ఫక్కీరప్ప, రాహుల్ దేవ్ సింగ్ లతో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా భవనాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలన్నారు. స్థల సేకరణలో ఆలస్యానికి కారణమవుతున్న భూవివాదాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో పట్టుబడిన మాదక ద్రవ్యాలను సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం భద్రపరచాలని ఎస్పీలను ఆదేశించారు.

ఇళ్ల పట్టాల పంపిణీకి కృషి: జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ఇళ్ల పట్టాలు అర్హత కలిగిన అడ్వొకేట్ క్లర్కులు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. ప్రిన్సిపల్ జిల్లా జడ్జి నిర్వహించిన సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టరును అడ్వొకేట్ క్లర్కులు, జిల్లా కోర్టు ఉద్యోగులు కలిసి తమకు ఇళ్ల పట్టాలు, స్థలాలు మంజూరు చేయాలని కోరారు. వారి అర్జీలు స్వీకరించి అడ్వొకేట్ క్లర్కులు అందరికీ ఒకే చోట ఇళ్ల పట్టాలు అందించేలా చూస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. గతంలోలాగా జిల్లా కోర్టు ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామన్నారు.

వైభవంగా పూల రథోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో ఆంజినేయస్వామి ఆలయంలో కార్తీక మాసం శనివారం సాయంకాలం 6గంటలకు వైభవంగా పూలరథోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం,ఆకుపూజ, పుష్పఅలంకరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమానికి విద్యుత్ కాంట్రాక్టర్ వన్నప్ప ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంకాలం పూల రథోత్సవం వేలాదిమంది భక్తుల మధ్య వైభవంగా సాగింది. ఈ పూల రథోత్సవంలో రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఏఈఓ శ్రీనివాసులు, సర్పంచ్ పరమేశ్వర, మాజీ ఆలయ ధర్మకర్తలు శాంతయ్య, వన్నూరుస్వామి, ఆలయ సిబ్బంది ఓబన్న పాల్గొన్నారు

సీపీఐ పోరాటంతో ఇసుక రవాణాకు అడ్డు కట్ట

విశాలాంధ్ర-తాడిపత్రి: సిపిఐ జోక్యంతోనే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేశామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య అన్నారు. శనివారము పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపప్పూరు మండలం పెద్దపప్పూరు పంచాయతీలోని పాఠశాల, దేవాలయం సమీపంలో పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఉంటే సిపిఐ జోక్యం చేసుకొని ధర్నాలు, వినతి పత్రాలు అధికారులకు సమర్పించాము. అలాగే శుక్రవారం భూగర్భ గనుల శాఖ కార్యాలయం వద్ద సిపిఐ కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాము. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్ట వేయకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటామని అధికారులను హెచ్చరించాము. దీంతో అధికారులు స్పందించి వెంటనే అక్రమ ఇసుక రవాణాను నిలుపుదల చేశారు. కావున సిపిఐ పార్టీ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి వాటి పరిష్కారం అయ్యే విధంగా పోరాటం చేయడమే సిపిఐ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య పెద్దపప్పూరు మండల కార్యదర్శి పురుషోత్తం ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

కల్వర్టులు నిర్మించి ...ప్రమాదాలు నివారించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పదవ వార్డులో అనేక చోట్ల కల్వర్టులు లేకపోవడం వల్ల తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే కలవర్టను నిర్మించి ప్రమాదాలు నివారించాలని సిపిఐ పార్టీ ఎంపీటీసీ సభ్యులు వన్నూరు సాహెబ్ అన్నారు. శనివారం గ్రామ సర్పంచ్ లలితమ్మకు మరియు కార్యదర్శి గౌస్ సాహెబ్ కు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదవ వార్డులో అనేక మురికి కాలువలపై బండ్లు పరచడం వల్ల అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, తక్షణమే వాటిని తొలగించి కల్వర్టులను నిర్మించాలన్నారు. వీటితో పాటు డ్రైనేజీలు, సీసీ రోడ్లు కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఏఏ చోట్ల కల్వర్టులు నిర్మించాలో సర్పంచుకు లిఖిత పూర్వకంగా ఇవ్వడం జరిగింది తెలిపారు.

ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర-రాప్తాడు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ శాఖ, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా" బాల బాలికల సంరక్షణ కేంద్రాలలో" ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు,ఆపరేషన్లు చేస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ బి.రమేష్ పేర్కొన్నారు. శనివారం ధర్మవరంపంగల్ రోడ్డులోని ఆర్.డి.టి సమ్మిళిత ఉన్నత పాఠశాల, అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ బి.రమేష్, ఎల్ .వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆర్డినేటర్ ఎండి రఫిక్, ఆర్డిటి సెంటర్ ఇంఛార్జి గౌస్, రెడ్ క్రాస్ సూపర్ వైజర్ శ్రీనివాస్, అకౌంటెంట్ రఘువీర్, టెక్నీషియన్ కృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పల్లకి సేవలో నరసింహుడు

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పల్లకీలో మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అన్ని రకాల ఆపరేషన్లు చేయబడుతుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోషన్ జనరల్ సర్జన్ డాక్టర్ రమణా నాయక్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ నాయక్ మీడియాతో మాట్లాడుతూ శింగనమల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నియోజకవర్గ వ్యాప్తంగా ఆపరేషన్లు చేయబడునని, సమయంలో వారి ఆధార్ కార్డు ఆరోగ్య శ్రీ కార్డు వెంట తీసుకుని రావాలని డాక్టర్ రమణ నాయక్ తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, నవంబర్ 2022

నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని శనివారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ మండల కార్యదర్శి కుంచపు చంద్ర ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి అంజి, సత్యసాయి జిల్లా రైతు సంఘం సహాయక కార్యదర్శి పూల శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లమాడ మండల వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇంటి పట్టాలతో పాటు పక్కాగృహాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దార్ దేవేంద్రనాయక్ కు సమర్పించారు. స్పందించిన తహాశీల్దార్ రెండు మూడు రోజుల్లో ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు ఆయా షాబ్ ,మండల సహాయ కార్యదర్శి వెంకటరమణ, ఓడిచెరువు సీపీఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, మహిళా నాయకురాళ్లు తిరుపతమ్మ, ఆదిలక్ష్మి, లక్ష్మి, గంగులమ్మ, రాము, నాగేంద్ర పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమం చూసి చంద్రబాబుకు మతిభ్రమించింది

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో భాగంగా చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వలేక మతిభ్రమించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇష్టారాజ్యంగా అధికారులు ప్రభుత్వం పోలీసులు ముఖ్యమంత్రి పై అక్కసు వెళ్లగకుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో భాగంగా శుక్రవారం కర్నూలు పర్యటనలో భాగంగా చంద్రబాబు నాయుడు మాటలు చూస్తే... ఓటమి భయం పట్టుకొని శుద్ధ పప్పు మరియు దత్తపుత్రుడుతో ఇష్టారాజ్యంగా మాట్లాడిచడమే కాకుండా 40 యేళ్ల రాజకీయ చరిత్రను మరచి, పోలీసులు అధికారులు లాయర్లు పై చీదరించుకోవడం హాస్యాస్పదమన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి వికేంద్రీకరణలో భాగంగా రాయలసీమను అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుట్టారని ఒక రాయలసీమ వాసిగా చంద్రబాబు వికేంద్రీకరణను వ్యతిరేకించడం ఆయన నీచ రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. సమావేశంలో సర్పంచ్ సరోజా నాగే నాయక్, వైస్ సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీపీ ప్రమీల భర్త మూర్తి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మమ్మ సత్యనారాయణ, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా,జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప, సర్పంచ్ వెంకట కృష్ణారెడ్డి, మాజీ టౌన్ కన్వీనర్ మేదర శంకర, వార్డు సభ్యులు అతావుల్ల,అన్సర్,సమర సింహా రెడ్డి,సుధాకర్, మల్లికార్జున రెడ్డి, ఓబుల పతి, చిరంజీవి,వెంకటేష్ పాల్గొన్నారు.

విస్తృత సేవలు అందించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఐసిఐసిఐ బ్యాంకు ద్వారా ప్రజలకు విస్తృతస్థాయిలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆ బ్యాంకు కెనరా బ్యాంకు ప్రక్కన నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా కలెక్టర్ తో పాటు సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు ప్రభుత్వ పథకాలతో పాటు అర్హులకు తగిన రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించాలన్నారు. యువతకు ఉపాధి కల్పనకు చిన్న సన్న పరిశ్రమల స్థాపనకు విధివిగా రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు జోనల్ అధికారి హరీష్ బాబు మాట్లాడుతూ, ఉత్తమ సేవలు అందించడానికి సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజరు మహమ్మద్ అలీ, అనంతపురం మేనేజర్ సురేష్ కుమార్, స్థానిక బ్యాంకు మేనేజరు పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వ యొక్క లక్ష్యం తో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి బాటలో నడుస్తున్నారని, ఇందుకు ప్రజలు కూడా పూర్తిగా మద్దతు పలకడం పట్ల ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 40 వార్డులలో నాడు-నేడు,గడప గడప ప్రత్యేక పథకం,మున్సిపల్ సాధారణ నిధులు ఆరు కోట్ల 50 లక్షల నిధులతో పట్టణంలోని పాఠ శాలల్లో అదనపు తరగతులు నిర్మాణ కార్యక్రమం,వార్డులలో సిమెం ట్ రోడ్లు, సిమెంటు కాలువలు,నిర్మించే నిమిత్తం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి 40 వార్డులలో భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ ఆనంద్, మున్సిపల్ చైర్మన్ లింగ నిర్మల, వైస్ చైర్మన్లు పెనుజూరు నాగరాజు,భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు,40మంది వార్డు కౌన్సిలర్లు, మాజీ వైస్ చైర్మన్ లు చందమూరినారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ ఈఈ సత్యనారాయణ,డి ఈ వన్నూరు స్వామి, ఏఈలు హరీష్, ప్రతాప్ పాల్గొన్నారు

క్రీడారంగ పోటీల్లో పాఠశాల ఆణిముత్యాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: క్రీడారంగ పోటీల్లో పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఆణిముత్యాలుగా ఉంటూ మంచి ప్రతిభను కనబరిచారని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ ప్రిన్సిపాల్ అనూప్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఇటీవల హిందూపురం ఎంజీఎం గ్రౌండ్లో జరిగిన అండర్ 17 వాలీబాల్ విభాగంలో పాల్గొని ,ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్ లో ప్రతిభా ఘనపరిచిన ,రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎస్ జగదీశ్వరి విద్యార్థి ఎంపిక కావడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇటీవల న్యాయం మధ్యలో జడ్పీహెచ్ స్కూల్లో జరిగిన అండర్ 17 త్రోబాల్ విభాగంలో పాల్గొని ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్లో ప్రతిభ ఘనపరిచి మా పాఠశాల 9వ తరగతి విద్యార్థి గిరి వర్ధన్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. డైరెక్టర్ పృథ్వీరాజ్ ప్రిన్సిపాల్ అనూప్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామ్ అశోక్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతిభా విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న ప్రతిభా వంతులైన విద్యార్థులకు కెనరా బ్యాంక్ ప్రోత్సాహక బహుమతి కింద నగదు పారితోషికాన్ని అందించారు. కెనరా బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బ్యాంకు ఆధ్వర్యంలోని విద్యాజ్యోతి పథకం కింద ముగ్గురు విద్యార్థులకు 5000 రూపాయలను బ్యాంకు మేనేజర్ కరుణాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ సురేష్ నాయక్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు అన్నం సుధాకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో డైట్ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-బుక్కపట్నం: సత్యసాయిబాబా 97వ జన్మదినాన్ని పురస్కరించుకొని సత్య సాయి బాబా స్కూల్స్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసంచన పోటీలలో బుక్కపట్నం డైట్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఇంద్రాణి రాష్ట్రస్థాయి తృతీయ బహుమతి గెలుపొందింది. ఈ బహుమతిని సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ ద్వారా బహుమతిని అందుకుంది. బహుమతి అందుకున్న విద్యార్థిని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ,అధ్యాపకులు అభినందించారు.

రాగి వైరు దొంగలను పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పోలీస్ సర్కిల్ కార్యాలయం నందు శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి సర్కిల్ పరిధిలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో అనేకచోట్ల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకున్నట్లు డి.ఎస్.పి హుస్సేన్ పీరా తెలిపారు. వివరాలు నలుగురు దొంగలు హిందూపురం కి చెందిన 1 అల్లా భాకాష్, 2 షేక్ చోటు,3 షేక్ ఇదాయత్, 4 షేక్ జబబుల్లా ను అరెస్ట్ చేసి వారిని శనివారం కియా పోలీస్ స్టేషన్ పరిధిలోని గుట్టూరు గ్రామం వద్ద అరెస్ట్ చేసినట్టు వారు ద్వారా 12 కేజీల రాగి వైరును స్వాధీనం చేసుకున్నట్లు, వారిపై కియా పోలీస్ స్టేషన్లో రెండు కేసులు, పరిగి పోలీస్ స్టేషన్లో రెండు కేసులు, సోమందేపల్లి పోలీస్ స్టేషన్లో ఒక కేసు, రోద్దం పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదైనట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సైలు రమేష్ బాబు, వెంకటరమణ, నరేంద్ర, నాగ స్వామి, నారాయణ, పాల్గొన్నారు. ఈ కేసులు చూపించడానికి పనిచేసిన పోలీసులు సుధాకర్, ఆదినారాయణ, దస్తగిరి, మారుతి, రామకృష్ణ, పోలీసులను డిఎస్పి అభినందిస్తూ వారికి ఎస్పీ నుంచి బహుమతులు అందే విధంగా చూస్తామని తెలిపారు.

సత్యసాయి జయంతికి 60 ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : సత్య సాయి జయంతి వేడుకలకు 60 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు జిల్లా ఆర్టీసి ప్రజా రవాణా అధికారి మధుసూదన్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని ప్రతి డిపో నుంచి అదనపు బస్సులు నడుపుతామన్నారు. ఈనెల 22 నుంచి 24 వరకు జిల్లాలోని ప్రతి రైల్వే స్టేషన్ కు ప్రత్యేక సర్వీసులు నడుస్తాయన్నారు. హైదరాబాదు, బెంగళూరు, చెన్నై, విజయవాడ తదితర నగరాలకు పుట్టపర్తి నుంచి రాకపోకలకు తగిన బస్సులు ఏర్పాటు చేశామన్నారు. బాబా జయంతి రోజు ఆయన 23న జిల్లా నలుమూలల నుంచి గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రతి డిపో నుంచి అదనపు సర్వీసులు నడుస్తాయన్నారు. భక్తులు, పర్యాటకులు, ప్రజలు కోరితే ప్రత్యేక బస్సులు కూడా నడుపుతామని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలో మరువలేనివని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం చిన్న కృష్ణారెడ్డి గ్రంథాలయ అధికారి కే జయరాం తెలిపారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆరవ రోజు గ్రంథాలయంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ప్రధానిగా అత్యంత ధైర్యాలిగా నిర్ణయాలు తీసుకుని భారతదేశాన్ని ముందుకు నడిపించారన్నారు. ఆయన చేసిన సేవలు నేటికీ ఉన్నాయన్నారు. అలాగే గ్రంథాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో వక్రత పోటీలు వ్యాచారచన ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను డాక్యుమెంట్ రైటర్ నిట్టూరి సత్యనారాయణ రావు ఆర్థిక సహాయంతో అందించడంతో 30 మంది విద్యార్థులకు వాటిని వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దిశా చట్టాన్ని మహిళలపై దాడులు హక్కులపై భగ్నం వాటిల్లకుండా ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే అలాంటి వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం దాతలని శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయునీలు అనంతలక్ష్మి, సుకన్య, డైట్ సూపర్నెంట్ సునీల్ కుమార్, ఉపాధ్యాయులు శివయ్య చౌదరి, రామ్మోహన్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ సాంబయ్య, పాఠకులు మొహమ్మద్, వెంకటరమణ అప్ప, వెంకటప్ప, రామాచారి, అటెండర్ మునీరు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-చిలమత్తూరు : తూ తూ మంత్రంగా సర్వసభ్య నిర్వహించారు. ఈ సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. అయితే గంటకే సమావేశాన్ని ముగించేశారు.అధికారులు ప్రజా ప్రతినిధులు రాకపోవడంతో సమావేశం నీరుగారిపోయింది. ప్రజా ప్రతినిధులు సమస్యలు వినే వాళ్లే కరువేయారని ఎంపిటిసి సభ్యులు మండపడ్డారు. అధికారులు కూడా నామమాత్రంగా సమావేశానికి హాజరయ్యారని విమర్శలు ఉన్నాయి. ఎంపీటీసీలకు కనీస గౌరవం కూడా ఎంపీడీవో ఇవ్వడంలేదని విమర్శిస్తున్నారు. పనులు చేస్తుంటే బిల్స్ ఏం బుక్ లు నమోదు చేయడం లేదంటూ మండిపడుతున్నారు. ఈ సమావేశానికి రాకపోవడానికి కారణం అధికారుల పనితీరుపై ఆరోపణలు ఉన్నాయి. ప్రజల సమస్యలపై ఏ ఒక్కరు కూడా గల్లం విప్పిన పాపాన లేదు. ఇప్పటికి నాలుగు సమావేశాలు జరిగిన ప్రజలకు ఏమి కూడా చేసిన పాపాన లేదని విమర్శలున్నాయి. ఏం పనులు చేయాలన్న మండల పరిషత్ అధికారి అడ్డుకుంటున్నాడని, అభివృద్ధి కళ్ళెం వేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఏదేమైనా అభివృద్ధి చేయాలంటే అధికారుల అడ్డువడడం ఎంతవరకు సమంజసం అని ఎంపీటీసీలు వాపోయారు. అధికారులు మర్యాద ఇవ్వకపోవడంతోనే ఈ సమావేశం మంత్రంగా జరగడం ప్రజాప్రతిని హౌసర్ కాకపోవడం కారణమని చర్చి జరుగుతోంది. ఏది ఏమైనా అధికారులు ప్రజాప్రతిని కలిసి అభివృద్ధి చేయలే తప్ప ఇలా ఒకరిపై ఒకరు విమర్శ చేసుకోవడం తారస్థాయికి చేరుతుంది. జిల్లా ఉన్నత అధికారులు ఈ ప్రజా ప్రతినిధులు అధికారుల మధ్య జరుగుతున్న విభేదాలను సదువుతారా లేదా అని వేచి చూడాల్సి ఉంది. శనివారం ఎంపీపీ లేకపోవడంతో ఈ సమావేశం వైస్ ఎంపీపీ తో సమావేశాన్ని కొనసాగించారు. ఈ సమావేశంలో ఏమాత్రం కూడా ప్రజల సమస్యలపై గల్లం విప్పిన పాపాన లేదు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు హాజరయ్యారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర- కదిరి: కదిరి పట్టణంలోని కుటాగుల రైల్వే గేట్ వద్ద ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో దాదాపు 150 మంది గిరిజన విద్యార్థులు కంటి వైరస్ తో బాధపడుతుండగా వారిలో 15 మంది విద్యార్థులకు వ్యాధి తీవ్రత అధికంగా ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి మా పిల్లలను పంపించండి అని అడిగినా పంపించకుండా ఒక ప్రత్యేక గదిలో బంధించడంతో ఏఐఎస్ఎఫ్ నాయకులు స్కూలు ముందు ధర్నా నిర్వహించారు. దీంతో అక్కడికి ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా కన్వీనర్ మురళి రావడంతో గది తాళాలు తీయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కంటి వైరస్ తో పాటు జ్వరంతో బాధపడుతున్న వారికి ఎలాంటి చికిత్సలు చేయించకుండా ఇలా ఒకే గదిలో అందరిని ఎందుకు బంధించడం జరిగింది అని అడిగితే ప్రిన్సిపాల్ వెంకటరమణ నాయక్ మిగిలిన విద్యార్థులకు ఎవరికి సోకకుండా బంధించడం జరిగిందని బుకాయించారన్నారు.ఈ విధంగా అందరినీ ఒకేచోట బంధించడం వలన వ్యాధి తీవ్రత ఎక్కువై ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రిన్సిపాల్ ని ప్రశ్నించారు. హాస్టల్లో ఎటు చూసినా అపరశుభ్రతతో పాటు అధికారులను నిర్లక్ష్యం వల్లనే వ్యాధులు సోకుతున్నాయని అదేవిధంగా విద్యార్థులతో హాస్టల్ పరిసరాల్లో పనులు చేపించడం వల్ల విద్యార్థుల అలసట గురవుతున్నారని ఆరోపించారు. విద్యార్థులు ఏమైనా బాల కార్మికుల అని ప్రశ్నించారు గత వారం రోజుల నుంచి విద్యార్థులు కంటి వైరస్తో బాధపడుతున్న ఎలాంటి చికిత్సలు అందించకపోగా వారిని ఇంటికి పంపించకుండా ఇక్కడే బంధించడం వలన వైరస్ విద్యార్థులందరికీ సోకిందని ప్రిన్సిపాల్ వార్డెన్ల మధ్య సఖ్యత లేక హాస్టల్ ని పరిశుభ్రంగా ఉంచకుండా విద్యార్థులకు రోగాలు రావడానికి కారణమైన ప్రిన్సిపాల్ వెంకటరమణ నాయక్,వార్డెన్ దుర్గాప్రసాద్ వెంటనే సస్పెండ్ చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను కలెక్టర్ ను డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థి నాయకులే 108 అంబులెన్సుకు కాల్ చేసి విద్యార్థులను హాస్టల్ వార్డెన్ తో పాటు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లజోడు పవన్, శేషం మహేంద్ర,జిల్లా సహాయ కార్యదర్శిఉపేంద్ర, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

వేరుశెనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట: మండల కేంద్రం లోని ప్రభుత్వం రభి సీజన్ కు సరఫరా చేయు వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమాన్ని కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు మేలు చేసే అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. గ్రామ సచివాలయం పరిధిలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తన కాయలను ఏ సీజన్ కు ఆ సీజన్ లో పంపిణీ చేయడంతో పాటు మందులను తక్కువ ధరలకే అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. అంతేకాకుండా రైతు తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా రైతు భరోసా కేంద్రాల్లోనే ఏర్పాటు చేశారన్నారు. ఒకప్పుడు మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన విత్తన కాయల పంపిణీ కేంద్రం వద్ద రోజుల తరబడి నిద్రాహారాలు మాని రైతులు వేచి ఉండే పరిస్థితి ఉండేదని, ఆ పరిస్థితి నుండి నేడు పూర్తిగా విముక్తి కలిగించి రైతులకు వారి సచివాలయం పరిధిలోనే విత్తన కాయల పంపిణీ అనేది చేయడం జరుగుతుందన్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్ లోకేశ్వర్ రెడ్డి ఎంపీపీ రాము, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచ్ అంజనమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, ఆర్బికె చైర్మన్ ఆదిరెడ్డి, ఎంపీటీసీలు తిమ్మారెడ్డి, రంగారెడ్డి, గోవింద నాయక్, నారాయణస్వామి, షామీర్, కో ఆప్షన్ సుభహాన్,సర్పంచులు వెంకటరామిరెడ్డి, అల్లాబక్షు, తిరుమలప్ప నాయుడు, మునీశ్వర్ నాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, వాటర్ షెడ్ చైర్మెన్లు ఓబుల్ రెడ్డి, భయ్యా రెడ్డి, మాజీ ఎంపీపీలు పుల్లారెడ్డి, సోమిరెడ్డి, వైస్ సర్పంచులు భాస్కర్ రెడ్డి, స్వామి రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, వెంకటేష్, రామకృష్ణ, అనిల్ నాయుడు, నాగరాజు నాయుడు చెన్నకృష్ణారెడ్డి, మండల అధికారులు, సోషల్ మీడియా సోదరులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో గాంధీ బజార్లో ఉన్న గ్రంథాలయం 55 వార్షికోత్సవ ఘనంగా లైబ్రరీ కల్పనమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రధాన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ బాబు హాజరయ్యారు.మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు గ్రంథాలయంలో భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా వేల పుస్తకాలు ఉంటాయని, ప్రతి విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలకు పోయే అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదివి ఎంతోమంది మేధావులయ్యారని విద్యార్థులందరూ గ్రంథాలయాన్ని సద్విని చేసుకోవాలని తెలియజేశారు.

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాధికారి కే.మెహబూబ్ భాష ఆధ్వర్యంలో శనివారం పాఠకులు విద్యార్థినీ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ వలీ,ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం లక్ష్మీబాయి,ఉర్దూ స్కూల్ హెచ్ఎం తబాసం బేగం పాల్గొన్నారు. గ్రంథలయ సిబ్బంది బ్రహ్మాచారి, పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో శనివారం దిశా చట్టం మహిళా సాధికారత పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రంథాలయాధికారి మాట్లాడుతూ దిశ యాప్ పోలీస్ యాప్ ను ప్రతి మహిళ బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రంగారెడ్డి విద్యార్థినిలు పాల్గొన్నారు.

సహకార బ్యాంక్ వారోత్సవాలు

విశాలాంధ్ర-నల్లమాడ: మండల కేంద్రంలోని సహకార బ్యాంక్ నందు శనివారం సహకార బ్యాంకు అధ్యక్షులు రంగారెడ్డి ఆధ్వర్యంలో 68 వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతు నవంబర్ 14 నుంచి జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు వారవోత్సవాలు జరుపుకుంటున్నారు తెలిపారు. సహకారబ్యాంకు ప్రైవేటు బ్యాంకు ధీటుగా రైతులకు రుణాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. సహకార బ్యాంక్ మేనేజర్ గోపాల్ మాట్లాడుతూ క్రాప్ లోనే ఉన్న ప్రతి రైతుకు పాడు పశువులు రుణాల ముంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.సీఈఓ కేశప్ప,సిబ్బంది ఆదినారాయణ,రఘునాథ రెడ్డి,డైరెక్టర్లు సీతారాం,గోపాల్,రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండలంలో కోడూరు పంచాయతీలో శనివారం ఘనంగా 69వ ప్రాథమిక సహకార సంఘం వారోత్సవాలు జరిగాయి. సహకార సంఘం చైర్మన్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. సీఈవో నరేంద్ర కుమార్ హాజరయ్యారు. సంఘం డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

బాడ్మింటన్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఉమ్మడి జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు సజావుగా జరిగాయని బుక్కపట్నం డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం టోర్నమెంట్ కం సెలక్షన్ పోటీలు నిర్వహించామని ఈ పోటీల్లో జిల్లాలోని 14 నియోజకవర్గాల నుండి దాదాపు 500 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందన్నారు. ముఖ్య అతిథులుగా సీతారామయ్య, పాఠశాల హెచ్ఎం శైలజ, ఉమ్మడి జిల్లాల స్కూల్ గేమ్స్ కార్యదర్శి అంజన్న, రవికుమార్ పాల్గొనడం జరిగిందన్నారు. పోటీ ఫలితాలలో అండర్ 14 బాలుర విన్నర్స్ అండ్ రన్నర్స్ లో తాడిపత్రి, సింగన మల,అండర్ 14 గర్ల్స్ విన్నర్స్ అండ్ రన్నర్స్ గా ధర్మవరం, పెనుకొం డ,అండర్ 17 బాలుర విన్నర్స్ అండ్ విన్నర్స్ గా కళ్యాణదుర్గం, గుంతకల్లు కాగా,అండర్ 17 గర్ల్స్ విన్నర్స్ అండ్ రన్నర్స్ గా సింగనమల, కదిరి కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. విజేతలందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజే శారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టుబడిన ద్విచక్ర వాహనాలు వేలం

విశాలాంధ్ర-అమడగూరు: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుట్టపర్తి ఎస్. డి. పి. ఓ, డాక్టర్ టి. డి యశ్వంత్ ఉత్తర్వుల పెనుకొండ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెంట్ రవి కుమార్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఉదయం 10 గంటలకు ఆమడగూరు మండల పరిధిలో వివిధ అక్రమ మద్యం మరియు నాటుసారా కేసులో పట్టుబడిన 35 ద్విచక్ర వాహనాలు మరియు ఒక 1ఆటో కు సంబంధించిన వేలం పాటను తనకల్ సెబ్ ఇన్స్పెకర్ జయనాథ్ రెడ్డి మరియు నల్లమడ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. నిరంజన్ రెడ్డి పర్యవేక్షణలో ఆమడగూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఎ.వెంకటనారాయణ,ఎ. ఎస్.ఐ, టి. మద్దిలేటి, సిబ్బంది ఎచ్. సి.బి. సుధాకర్, కానిస్టేబుల్స్ బి. విజయ కుమార్, ఇ వెంకట రమేష్ ఎ.విజయ భాస్కర్, భార్గవ్, చంద్రహాస్‌లు నిర్వహించగా వేలంపాటలో మొత్తం 4,75,200/-రావడం జరిగింది. సదరు మొత్తాన్ని జి.ఎస్.టి.తో సహా గవర్నమెంట్ ఖాతాలో వేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

పాఠశాల హెచ్ఎం లకు డిడిఓ అధికారాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు డిడి ఓ అధికారాలు ఇచ్చినట్లు ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది.శనివారం పట్టణంలోని బిఎస్ఆర్ గర్ల్స్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన అభినందన సభకు మున్సిపల్ ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉమాపతి,లక్ష్మి నారాయణరెడ్డి, పద్మావతి, మేరీ వర కుమారి లతోపాటు యుటిఎఫ్ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ తదితరులు ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు.టీచర్లు భాస్కరయ్య, శ్రీనివాసులు,హరిశంకర్,మహేశ్వర్ రెడ్డి,లావణ్య,శ్రీలత,పద్మజారాణి, పార్వతమ్మ,గీత,మంజుల,జబీనా,సేమ మాధవి,విజయలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

ఈవోగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-నల్లచెరువు: శ్రీ సత్యసాయి జిల్లా నల్లచెరువు మండల పరిధిలోని పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం ఈవోగా సి.రామాంజనేయులు శనివారం బాధ్యతలు చేపట్టారు.స్వామివారిని దర్శించుకున్న ఆలయ ఈవో రామాంజనేయులు అనంతరం తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

గ్రంథాలయాలతోనే విజ్ఞానం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: గ్రంథాలయాలు మంచి విజ్ఞానాన్ని, మంచి మార్గదర్శకతో,మానవ జీవిత విధానమును తెలియజేస్తుందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పట్టణములోని గుట్టకింద పల్లిలో కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించుకున్నారు. శుక్ర,శనివారాలలో పుస్తక ప్రదర్శన వ్యాసరచన వక్తుత్వ క్విజ్ పోటీలను నిర్వహించారు.వ్యాసరచన లో మేఘ,వర్షిని,అనూష, మౌలాలి కాగా,డిగ్రీ లెవెల్లో ప్రమీదా, కావ్య,నందినిలకు బహుమతులను ప్రధానం చేశారు. గ్రంథాలయాధికారి కిరణ్ కుమార్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విహెచ్‌పిఎస్ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శనివారం హిత చింతక్ అభియాన్ (సభ్యత్వం)కార్యక్రమంలో భాగంగా, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, బీజేపీ హిందూపురం అసెంబ్లీ ఇంచార్జ్ కేవీ చలపతి, మినిస్ట్రీస్ అఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ బోర్డు డైరెక్టర్ రమేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర సంపర్క అభియాన్ మెడికుర్తి హరి, అమర్ దేవంద్ర, బంగారు చంద్ర, ఎంపీటీసీ పరిగి చంద్ర రెడ్డి, శీనా,సాయికుమార్ విశ్వ హిందూ పరిషత్ హిత చింతక్ (సభ్యత్వం) నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో భజరందల్ జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్, భజరందల్ జిల్లా భలోపాసన కేంద్ర ప్రముఖ్ ఆదిత్య శ్రీనివాస్, భజరందల్ జిల్లా విద్యార్థి ప్రముఖ్ సుధీర్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.